www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
గురువారం | 17 | జూలై | 2025 పేజీలు : 8

## వేసవిని తలపిస్తున్న ఉబ్బ



-అననుకూల వాతావరణంలో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

2 లో

## సిపిఐతో నా అనుబంధం
# కొనసాగుతుంది




**-అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో సిపిఐకి ప్రాధాన్యత**
**-వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** 30 ఏళ్లుగా సిపిఐతో తనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, తాను ఎక్కడ ఉన్నా సిపిఐతో తన అనుబంధం కొనసాగుతుందని వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో సిపిఐకి తగు ప్రాధాన్యత కల్పిస్తానని ఆయన స్పష్టం చేశారు. బుధవారం వైరా శాసన సభ్యులు రాందాస్ నాయక్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఖమ్మం గిరిప్రసాద్ భవన్ సిపిఐ కార్యాలయంకు చేరుకుని సిపిఐ, కాంగ్రెస్ వైరా నియోజకవర్గ నేతల సంయుక్త సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యర్రాబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో

మిగతా 2లో..

## సంక్షేమంలో మహిళలకు
# అధిక ప్రాధాన్యత



**-కోటిమంది మహిళలను కోటీశ్వరులుగా చేస్తాం**
**-మహిళా శక్తి సంబరాల్లో మంత్రి పొంగులేటి**

**ప్రజాపక్షం/దమ్మపేటః** రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమంలో అధిక ప్రాధాన్యత ఇస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను, కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని, ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన 18 నెలలుగా సంకల్పబద్ధంగా ముందుకు సాగుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం దమ్మపేట మండల కేంద్రంలోని గిరిజన గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన మహిళా శక్తి సంబరాల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు.

మిగతా 2లో..

## సిపిఐది వందేళ్ల పోరాటాల చరిత్ర



**సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం**

**ప్రజాపక్షం/పెనుబల్లిః** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ది వంద సంవత్సరాల పోరాట చరిత్ర అని, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ ఆశాదీపమని భాగం హేమంతరావు అన్నారు. బుధవారం మండల పరిధి లోని గట్టుగూడెం గ్రామంలో జరిగిన సీపీఐ పెనుబల్లి మండల 9వ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటుందని పేదవాడి భూమి కోసం, భుక్తి కోసం అలుపెరగని పోరాటాలు చేసిందని పాలకపక్షాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిలదీస్తూ ప్రజా ఉద్యమాలు నిర్మించిందని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో భూ పోరాటంలో విజయం సాధించామని అనేక సంవత్సరాలుగా పోడు భూములపై చేసిన పోరాటాలు చేసిన ఫలితంగా హక్కులు సాధించామని ఇది సిపిఐ విజయమని పేర్కొన్నారు. అదే విధంగా దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని గిరిజన చట్టాలను అటవీ చట్టాలను కార్మికుల చట్టాలను మార్చివేస్తూ పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం పనిచేస్తుందని దుయ్యబట్టారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను దారుణంగా కాల్చి చంపుతున్నారని ఇది చట్ట వ్యతిరేకమైనదని విమర్శించారు. గిరిజన

మిగతా 2లో..

## విద్యారంగం పట్ల వివక్ష




**- విద్యా సంబంధిత బకాయిలను వెంటనే విడుదల చేయాలి**
**-ఏఐఎస్ఎఫ్ డిమాండ్**
**-కలెక్టరేట్ ముట్టడి ... ఉద్రిక్తం, తోపులాట**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగం పట్ల వివక్ష ప్రదర్శిస్తుందని ఇది విద్యార్థులకు శాపంగా మారిందని ఏఐఎస్ఎఫ్ ఆరోపించింది. విద్యా సంబంధిత బకాయిలను వెంటనే విడుదల చేయాలని, స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల చేయని పక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో బుధవారం ఉపకార వేతనాలను, బోధన రుసుములను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్‌ను ముట్టడించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో హాజరైన విద్యార్థులు కలెక్టరేట్‌లోకి చొచ్చుకుపోయేందుకు ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో పోలీసులకు, విద్యార్థులకు మధ్య తోపులాట జరిగింది. ఒక దశలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ మాట్లాడుతూ నాలుగేళ్లుగా ఫీజు రీయంబర్స్‌మెంట్ చెల్లించడం లేదని ఉపకార వేతనాలను ప్రభుత్వం విడుదల చేయలేదని ఆరోపించారు. ప్రభుత్వం మారితే

మిగతా 2లో..

# 16 మంది కార్మికుల సమస్యలను ఎజెండాలో చేర్చాలి

**-మేయర్‌కు కార్పొరేటర్ బిజి క్లైమెంట్ వినతి**



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ఖమ్మం కార్పోరేషన్‌లో పని చేస్తున్న 16 మంది ఉద్యోగులను కెఎంసియే నేరుగా అవుట్ సోర్సింగ్ పద్ధతిలో తీసుకునే అంశాన్ని ఎజెండాలో పెట్టాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఖమ్మం కార్పొరేటర్ బిజి క్లైమెంట్ మేయర్ పునుకొల్లు నీరజను కోరారు. బుధవారం మేయర్ పునుకొల్లు నీరజను వారి చాంబర్‌లో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు తో కలిసి బిజి క్లైమెంట్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పబ్లిక్ హెల్త్‌లో పనిచేసి ప్రస్తుతం మిషన్ భగీరథ వాటర్ ఫిల్టర్ ఆపరేటర్లు, పంపు ఆపరేటర్లు, లీకేజీ వర్కర్లుగా పని చేస్తున్న 16 మంది ఉద్యోగులకు 2024 ఫిబ్రవరి మూడున జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఇచ్చిన హామీ మేరకు వారిని కెఎంసినే నేరుగా వారిని అవుట్ సోర్సింగ్ విధానంలో తీసుకోవాలన్నారు. దాని కొరకు ఈ నెల 23న జరిగే జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఎజెండాలో పొందు పర్చాలని మేయర్‌ను కోరారు. బడ్జెట్ సమావేశాల సమయంలో కూడా కమిషనర్‌తో పాటు జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చినట్లు మేయర్‌కు గుర్తు చేశారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు రెండు సంవత్సరాల పెండింగ్ వేతనాలను చెల్లించినందుకు ఈ సందర్భంగా మేయర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కర్లు గుడ్ల మహేష్, వేముల హరీష్, పద్మాల వెంకటేశ్వర్లు, సాంపాటి మహేష్, బత్తిని శివకృష్ణ, చోరపాటి గురుమూర్తి, వీరపనూరి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : మధిరలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మం నగరంలోని సిపిఐ కార్యాలయంలో బాగం ప్రసాద్ అధ్యక్షతన సిపిఐ రఘునాథపాలెం మండల కౌన్సిల్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పగడాల మల్లేష్ మాట్లాడుతూ ఈనెల 19, 20 తేదీల్లో మధిరలో సిపిఐ 23వ జిల్లా మహాసభలు జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభలకు రఘునాథపాలెం మండలం నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రజల పక్షాన పోరాడేది సిపిఐ పార్టీ అన్నారు. మండలంలో ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి పోరాటాలు నిర్వహించాలన్నారు. కేంద్రం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తున్నారన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నా కేంద్ర మాత్రం కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలన్నారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి లచ్చిరాం, జావ్లా, బీనా, రావెళ్ల సురేష్, సత్యనారాయణ, నాదం, కురువెళ్ల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐటిలో కృత్రిమ మేధా ప్రశంసా దినోత్సవం



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : ప్రపంచ గతిని మార్చగల శక్తి కృత్రిమ మేధకు ఉందని ఎస్‌బిఐటి కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. బుధవారం కళాశాలలో కృత్రిమ మేధా ప్రశంసా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న కృష్ణ మాట్లాడుతూ రేపటి భవిష్యత్తు నేటి ఆవిష్కరణలు నిర్ణయిస్తాయన్నారు. ఇంటర్నెట్ తర్వాత విప్లవాత్మక మార్పులను కృత్రిమ మేధానే సాధించగలిగిందన్నారు. సిఎస్ఈ (ఏఐఎంఎల్) విభాగాధిపతి డా॥ కె. స్ఫూర్తి మాట్లాడుతూ అతి చిన్న స్పామ్ ఫిల్టర్స్ నుండి అత్యంత కఠినమైన రోబోటిక్స్, సెల్ఫ్ డ్రైవింగ్ కార్స్, రక్షణ రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాముఖ్యతను తెలియజేశారు. సిఎస్ఈ విభాగాధిపతి డా॥ సుప్రియ మీనన్ విద్యార్థులకు ప్రజంటేషన్ ద్వారా ఏఐ ఉపయోగాల గురించి వివరించారు. ఏఐ వలన భవిష్యత్తులో ఉద్యోగాల కొరత ఏర్పడదని కానీ వాటి నైపుణ్యాల వల్ల ఉద్యోగ స్వభావం మారుతుందన్నారు. కరస్పాండెంట్ డా॥ ధాత్రి మాట్లాడుతూ ఇంజనీరింగ్ ఈరోజుల్లో కేవలం ఒక విభాగానికి మాత్రమే పరిమితం కాదని ప్రతి రంగంలో కృత్రిమ మేధాను జోడించడం అనివార్యమన్నారు. ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఒక సాధనమని దానిని సమాజ శ్రేయస్సు కోసం మాత్రమే ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్లు గుండాల ప్రవీణ్‌కుమార్, గంధం శ్రీనివాసరావు, ఎవివి శివప్రసాద్, జె. రవీంద్రబాబు, డిప్లొమా ఇంచార్జ్ జహీరుద్దీన్, వివిధ విభాగాల అధిపతులు, టిపివో ఎన్. సవిత, కో ఆర్డినేటర్ జి. ప్రభాకర్ పాల్గొన్నారు.

# పిఆర్‌టియు సభ్యత్వ నమోదు





ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : పిఆర్‌టియు యూనియన్ సభ్యత్వ నమోదు, జనరల్ ఫండ్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం పిఆర్‌టియు ఖమ్మం అర్బన్ మండల శాఖ ఆధ్వర్యంలో నగరంలోని బాలాజీ నగర్, కైకొండాయిగూడెం, పాండురంగాపురం, బల్లేపల్లి, పుట్టకోట, కొత్తగూడెం పాఠశాలల్లో సభ్యత్వ నమోదు, ఫండ్ క్యాంపెయిన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ మండల అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బి. రవికిరణ్ లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పిఆర్‌టియు ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల బిల్లులను, డిఏలను వెంటనే మంజూరు చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్ల షెడ్యూల్‌లను విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు రమణ, నాగిరెడ్డి, ప్రసాద్, శ్రీనివాసరావు, వెంకన్న, రాములు, రంగారావు, ఆదినారాయణ, సాంబశివరావు, రామకృష్ణ, అచ్యుతరావు, మురళి, కృష్ణ, నవీన్‌కుమార్, రాంబాబు, వెంకటకుమారి, సునీత, జయ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. రఘునాథపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా పలు పాఠశాలల్లో సభ్యత్వ నమోదు, జనరల్ ఫండ్ క్యాంపెయిన్ నిర్వహించి ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేశవరావు, తుమాటి సైదుబాబు లు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ప్రమోషన్, బదిలీలు వెంటనే చేపట్టాలన్నారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాయల నర్సింహారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ



ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : మొక్కల పెంపకంతోనే పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చునని నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా బుధవారం ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో 32 కిలో మీటర్ల మేర రోడ్డు డివైడర్లపై అర్నాంట్ (వక్క) చెట్లు నాటే కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ప్రారంభించారు. శ్రీశ్రీ సర్కిల్ నుండి విజయ ఇంజనీరింగ్ కళాశాల వరకు సుమారు 810 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 32 కిలో మీటర్ల డివైడర్ల మధ్య వక్క చెట్ల నాటడం వల్ల నగరం ఆహ్లాదకరంగా మారడంతో పాటు కార్పొరేషన్‌కు ఆదాయ వనరుగా మారే అవకాశం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకమే మార్గమన్నారు. ఖమ్మం నగరంలో పచ్చదనం పెంచేందుకు విరివిగా మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం కూడా ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖాధికారి రాధిక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్: ఈ నెల 19,20 తేదీలలో జరగనున్న ఖమ్మం జిల్లా సిపిఐ 23వ మహాసభను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్‌రోడ్‌లో గల సిపిఐ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మధిరలోని రెడ్డి గార్డెన్స్‌లో ఉదయం 9గంటలకు ప్రారంభం కానున్నాయన్నారు. ప్రతినిధులలో పురుషులు ఎర్రచొక్కా, మహిళలు ఎర్ర చీరను ధరించుకుని హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, సహాయకార్యదర్శులు ఉన్నం రంగారావు, చెరుకుపల్లి భాస్కర్, సిపిఐ నాయకులు దండి రంగారావు, వెంపటి సురేందర్, పొన్నెకంటి రామకృష్ణ, బద్దల మల్లయ్య, అబూబకర్, వడ్లకుంట వీరబాబు, యువజన సంఘం సభ్యులు రెబ్బగొండ్ల గోపి, రంజిత్, కొక్కు రిత్విక్ తదితరులు పాల్గొన్నారు.

# యువతి తల్లిదండ్రుల బెదిరింపుతో యువకుడి ఆత్మహత్య



ప్రజాపక్షం/ఖమ్మంరూరల్: ప్రియురాలి తల్లిదండ్రుల బెదిరింపులతో భయపడిన ప్రియుడు పురుగుమందు తాగి మృతి చెందిన సంఘటన ఖమ్మంరూరల్ మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...పడమటితండాకు చెందిన టి. సరస్వతి, ఉపేంద్రచారిల ఏకైక కుమారుడు విఘ్నేష్ చారి(20) ఖమ్మంలో ఓ వెల్డింగ్ షాపులో పనిచేస్తున్నాడు. ఇతనికి ఆ పరిధిలోని ఓ ముస్లిం యువతితో పరిచయం ఏర్పడి ఫోన్‌లో సంభాషించుకుంటున్నారు. ఇది యువతి తల్లిదండ్రులు పఠాన్ రఫీ, షకీలాకు తెలిసి, యువకుడిని చావు లేక పోతే చంపేస్తాం అని ఈ నెల 1న బెదిరించారు.ఈ నేపథ్యంలో భయపడిన యువకుడు ఈనెల 3న తన గ్రామ శివారులో కలుపుమందు తాగి, తల్లికి ఫోన్ చేసి చెప్పాడు. తక్షణమే సదరు యువకుడిని చికిత్స నిమిత్తం ప్రశాంతి ఆసుపత్రిలో చికిత్స చేపిస్తుండగా..బుధవారం మృతి చెందాడు. తల్లి సరస్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఓ ముష్క రాజు తెలిపారు.

# నేడు ఏఐవైఎఫ్ 13వ మండల మహాసభ

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్: నేడు ముత్తగూడెంలో అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 13వ మండల మహాసభను నిర్వహిస్తున్నట్లు యువజన సంఘం పాలేరునియోజకవర్గ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు ప్రారంభం కానుందని, యువతి, యువకులు, ప్రతినిధులు సకాలంలో హాజరయ్యి జయప్రదం చేయాలని కోరారు.

# నానో యూరియా వాడకాన్ని ప్రోత్సహించాలి



ప్రజాపక్షం/ మధిర రూరల్ : రైతులు నానో యూరియా వాడకాన్ని ప్రోత్సహించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి డి.పుల్లయ్య అన్నారు. బుధవారం సిరిపురం గ్రామంలో నానో యూరియా క్షేత్ర సందర్శనలో భాగంగా పత్తి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ నానో యూరియా వాడకం వలన మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని, నానో యూరియా వాడకం వలన ఖర్చు తక్కువగాను, వాతావరణ కాలుష్యం తగ్గుతుందని తెలిపారు. నానో యూరియాను ఎంపిక చేసిన కలుపు మందులో పిచికారీ చేయవచ్చునని రైతులకు వివరించారు. అలాగే మధిర రైతు వేదికలో ఎఈఓ, ఎఓలకు ఆయిల్ పామ్ పంటపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.విజయచంద్ర, వ్యవసాయాధికారి కె.సాయిదీక్షిత్, వ్యవసాయ విస్తరణాధికారులు వేణు, గురుమూర్తి, రైతులు పాల్గొన్నారు.

# నిజాయితీతో ప్రజలకు సేవలు అందించాలి

**-మోడల్ సిఎస్‌సి శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్**





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** నిజాయితీతో ప్రజలకు సేవలు అందించి ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సిఎస్‌సి శిక్షణ పొందుతున్న ఎస్‌హెచ్‌జి మహిళలకు సూచించారు. ఖమ్మం ఐటి హబ్‌లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి డిజిటల్ ఇండియా మోడల్ సిఎస్‌సి శిక్షణా కేంద్రాన్ని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం సందర్శించారు. జిల్లాలో 153 మంది స్వశక్తి మహిళా సంఘాల సభ్యులకు శిక్షణలో భాగంగా మొదటి విడతలో 70 మందికి తరుణీ హాట్ సెంటర్‌లో శిక్షణ ఇవ్వగా మిగిలిన వారికి ఐటి హబ్‌లో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ద్వారా ఈడిపి, ఐటి స్కిల్స్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కామన్ సర్వీస్‌సెంటర్ శిక్షణ పూర్తి చేసుకుని గ్రామాల్లో వ్యాపారవేత్తలుగా కెరియర్ ప్రారంభించుచున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. సాంకేతికత విపరీతంగా పెరిగిందని ప్రస్తుతం ఫోన్ ద్వారా ప్రతి ఒక్కరికి టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందన్నారు. పట్టణాలకు మాత్రమే పరిమితం కాదన్నారు. కామన్ సర్వీస్ సెంటర్ సేవలను మరింత విస్తరించవచ్చునన్నారు. ఆధార్‌కార్డు అప్‌డేట్, బ్యాంకింగ్ సేవలు , కేంద్ర ప్రభుత్వ పథకాలు, రవాణా టికెట్ బుకింగ్, పాసుపోర్టు సేవలు, హెల్త్ కార్డు సేవలు వంటి అనేక రకమైన సేవలు మనం సిఎస్‌సి ద్వారా ప్రజలకు అందించవచ్చునన్నారు. కామన్ సర్వీస్ సెంటర్‌తో పాటు జిరాక్స్ సెంటర్, జనరల్ స్టోర్స్ వంటివి ఏర్పాటు చేసి వ్యాపార విస్తరణకు చర్యలు తీసుకోవాలన్నారు. జీవితంలో ఆటంకాలు వచ్చినప్పుడు అధైర్యపడకుండా ముందుకు సాగాలన్నారు. నిజాయితీతో ప్రజలకు సేవలు అందిస్తే వ్యాపారం క్రమంగా పెరుగుతుందన్నారు. సిఎస్‌సి ద్వారా మొదటి విడత శిక్షణ పొందిన మహిళలు మాట్లాడుతూ సిఎస్‌సి సెంటర్ల ద్వారా గ్రామాల్లో విస్తృతంగా, సంతృప్తికరంగా సేవలు అందిస్తామని, గ్రామాల్లో చిన్న వ్యాపారాలు ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకు లింకేజీ రుణాలు అందించేందుకు సహకరించాలన్నారు. అనంతరం సిఎస్‌సి దివాస్ 16 సంవత్సరాల డిజిటల్ ఇన్ క్లూషన్ సందర్భంగా స్వయం సహాయక సంఘాల సభ్యులతో కలిసి కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఎస్‌హెచ్‌జి మహిళలకు బయోమెట్రిక్ డివైస్‌లను అందజేశారు.ఈ కార్యక్రమంలో సిఎస్‌సి ప్రాజెక్టు మేనేజర్ హరికృష్ణకుమార్, టాస్క్ రిజినల్ మేనేజర్ అశోక్‌కుమార్ నాయక్, ఖమ్మం ప్రాజెక్టు మేనేజర్లు షేక్ ఫయాజ్, సురేష్‌కుమార్, ఈడిపి ట్రైనర్ బాలు ప్రవరక్య, డిజి పే ఆధార్ సర్వీస్ మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్‌కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో అంతర్గత రోడ్ల ఆక్రమణ




**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీలో పలు ప్రాంతాల్లో అంతర్గత రోడ్లు ఆక్రమణకు గురై కనుమరుగవుతున్నాయని. రోజు రోజుకు మున్సిపాలిటీలో జనాభా పెరుగుతూ ఉంది. భవిష్యత్తు తరాలకు మార్గదర్శకంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండేవిధంగా ఉండాల్సిన రోడ్లు ప్రస్తుతానికి ఆక్రమణదారుల కోరల్లో ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఇలా రోడ్లు ఆక్రమించుకుంటే ప్రజలకు భవిష్యత్తులో ఇబ్బంది కాదా ఆ రోడ్డు పనికిరాదులే అని అనుకుంటే తప్పేప, ఏదో ఒక సమయంలో ప్రతిరోడుడ ప్రజలకు ఉపయోగపడుతుంది. ప్రజల అవసరాలకు రోడ్లు చాలా అవసరం. అధికారులు పలు వార్డుల్లో ఆక్రమణకు గురైన లింకు రోడ్లను గుర్తించి వాటిని వెలుగులోకి తీస్తే ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు అందించినట్లు అవుతుంది. 20 వార్డుల్లో ఎక్కడ ఏ వార్డులో రోడ్డు ఆక్రమణ గురైంది. ఎవరెవరు రోడ్ల ఆక్రమణ చేసుకున్నారు అనే వివరాలను ముందు గుర్తించి ఆ తర్వాత ఆక్రమణకు పాల్పడిన రోడ్లను నిజమే అని నిర్ధారించితే వాటిని వెలుగులోకి తీసుకొస్తే ప్రజలు అధికారులను అభినందిస్తారు.

## ఎండాకాలాన్ని తలపిస్తున్న వానాకాలం



**ప్రజాపక్షం/కల్లూరు:** ఎండాకాలం ను తలపిస్తున్న వానాకాలంలో వర్షాభావ పరిస్థితుల వల్ల వరి పంటలు ఎండిపోయిన పరిస్థితుల్లో అధికమైన ఎండలు వలన పంట లు సాగు 40 శాతం కూడా పూర్తి కాకపోవడంతో వానా కాలంలో చల్లగా ఉండే వాతావరణం వేడిగా ఉండటంతో వేడి వాతావరణం వలన నీరు తడారి వేడిమికి ఇబ్బందులు పడుతున్నారు. పంటలు సాగుకు వేడిగా ఉండటం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వానాకాలంలో మూడు నెలలపాటు చల్లగా ఉండే పంటలకు వాతావరణం సక్రమంగా లేనందున వేసిన పంటలు కూడా దిగుబడి తగ్గే అవకాశం ఉందని రైతులు తెలుపుతున్నారు. ఇప్పటికే 29,000 ఎకరాలలో భూమిలో పంటలు సాగు చేస్తుండగా వేసిన పంటలను ఏ విధంగా అయినా రక్షించుకునేందుకు తిప్పలు పడుతున్నారు. అదేవిధంగా ఇదే సమయంలో సీతారాం ద్వారా గోదావరి రావడంతో కొంచెం రైతులు ఊపిరి పీల్చుకున్నారు. మండల పరిధిలోని సాగర్ ఆయకట్టులో పంటలు ఆలస్యంగా సాగు అయ్యే అవకాశం ఉన్నందున దిగుబడి కూడా తగ్గే అవకాశం ఉందని రైతులు పేర్కొంటున్నారు.

## కాకరవాయిలో వైద్య శిబిరం



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలో ఇటీవల విష జ్వరాలు వ్యాపిస్తున్న తరుణంలో సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వసుంధర ఆధ్వర్యంలో బుదవారం ప్రత్యేక వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా మలేరియా వ్యాధి నివారణ అధికారి వెంకటరమణ సందర్శించారు. గ్రామంలో ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచనలు చేశారు. గ్రామంలో జ్వరపీడితులకు వైద్య పరీక్షలు నిర్వహించి రక్తనమూనాలు తీసుకుని పరీక్షించిన అనంతరం మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా వ్యాధి నివారణ అధికారి వెంకటరమణ, వైద్యులు వసుంధర మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు కుట్టకుండా చూసుకోవాలని, పలు ఆరోగ్య నియమాలపై సూచనలు, సలహాలచ్చారు. ఈ కార్యక్రమంలో పల్లెదవఖానా వైద్యురాలు డాక్టర్ నిరీష, పంచాయతీ కార్యదర్శి అంజి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** రాష్ట రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని మండల కాంగ్రెస్ నాయకులు, పాలేరు డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఓరా వెంకటేశ్వరరావు అన్నారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖం డించారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ రాష్ట్ర సంపదను కొల్లగొడుతూ ప్రాజెక్టుల పేరుతో 7లక్షల కోట్లు అప్పులు చేసి నీతులు మాట్లాడితే గురిగింజ సామెత గుర్తుకొస్తుందని తీవ్రంగా విమర్శించారు. ప్రజల మనిషి అనునిత్యం ప్రజా సమస్యల కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఎంతో ఆదర్శ నాయకుడని, అలాంటి నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలే తగినగుణపాఠం చెప్పుతారన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద లబ్దిదారులకు మంజూరైన పత్రాలను పంపిణీ చేశారు. బుధవారం మండల పరిధిలోని కోయచలక గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా 20 మంది లబ్దిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు చెరుకూరి పూర్ణచందర్‌రావు మాట్లాడుతూ పేదల సొంతింటి కల సాహకారం చేసేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఇల్లు కట్టుకునేందుకు ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు అందిస్తుందన్నారు. అర్హులైన ప్రతి వారికి దశల వారీగా ఈ పథకం క్రింద లబ్దిదారులను ఎంపిక చేస్తారని తెలిపారు. గ్రామానికి మొదటి విడతగా 20 మందికి ఈ పథకం క్రింద లబ్ది చేకూరిందని రెండవ విడతలో మరి కొంత మందికి లబ్ది చేకూరుతుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు నాయకులు, లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెరుకూరి సీతారాములు, నాయకులు మేళ్లచెరువు రాంప్రసాద్, మాధంశెట్టి హన్మంతరావు, చెరుకూరి ముత్తయ్య, మాధంశెట్టి సీతారాములు, చెరుకూరి కృష్ణారావు, అమరం అప్పారావు, బలుసుపాటి ఏసు, శేషయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** మండల పరిధిలోని గణేశ్వరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాప న చేశా రు. బుధవారం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా 17 మంది లబ్దిదారులకు ఇండ్లు మంజూరయ్యాయి. ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ది చేకూరుతుందన్నారు. తొలి విడతలో మంజూరు కాని వారు అధైర్యపడవద్దని ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కన్వీనర్ వాంకుడోత్ దీప్లానాయక్, ఆత్మ కమిటీ ఛైర్మన్ దిరిశాల చిన్న వెంకటేశ్వర్లు, మాలోత్ రాము, కొర్రా కృష్ణ, భూక్యా పద్మ, కొర్రా రవి, లకావత్ మౌనిక, గాజుల రమేష్, భూక్యా సోమ్లా, భూక్యా బాలు, బాదవత్ పంతులు, కృష్ణ, వీరయ్య, భూక్యా నాగ తదితరులు పాల్గొన్నారు.

## మధిర మార్కెట్‌యార్డు పరిశీలన



**ప్రజాపక్షం/ మధిర :** మధిర వ్యవసాయ మార్కెట్ కార్యాలయాన్ని రాష్ట, జిల్లా కోఆర్డినేటర్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావుతో కలిసి బుధవారం సందర్శించారు. ధాన్యం కొనుగోళ్ల సమయంలో జరుగుతున్న ఇబ్బందులపై చర్చించి ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాటు చేసిన కేంద్రాల్లో కావాల్సిన యంత్ర పరికరాలు సకాలంలో అందుతున్నాయా లేదా అన్న అంశంపై ఆరా తీశారు. రాష్ట్ర కోర్డినేటర్ సెంట్రల్ యూనివర్సిటీ హైద్రాబాద్ ప్రొఫెసర్ డాక్టర్ ఎలిసి మల్లయ్య, జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ బిఎన్‌రావు, కె.గణేష్ మధిర వ్యవసాయ మార్కెట్‌లో ఉన్న ప్యాడ్ క్లీనర్లు, వినోఇంగ్ ఫ్యాన్స్, తేమశాతం నిర్ధారణ యంత్రాలతో పాటు ఎలక్ట్రానిక్ కాంటాలను పరిశీలించారు. అనంతరం మార్కెట్ కార్యాలయంలో సొసైటీల సిఇఓలు, ఐకెపి మార్కెట్ ఉద్యోగులతో పాటు రైతులతో సమావేశమై కొనుగోళ్ల కేంద్రాల్లో కల్పించిన సౌకర్యాలు, ఇతర సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఎ.అలీం, ఎస్ఎంఎ ఎం.రామకృష్ణ, ఎఎంసి వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి కె.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** గుండెపోటుతో వ్యక్తి మృతి చెందిన సంఘటన రఘునాథపాలెం మండలంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని ఈర్లపుడి గ్రామానికి చెందిన బానోత్ ధర్మయ్య (60) ఇంట్లో ఒక్కసారిగా కుప్పకూలి పోయాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ధర్మయ్య మృతితో కుటుంబంలో, గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇదిలా ఉండగా ధర్మయ్య వైరా మాజీ ఎంఎల్ఎ మదన్‌లాల్ బాబాయ్ కుమారుడు.

## దారెల్లి కృష్ణవేణికి పలువురు నివాళి



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ ఐదో వార్డులోని దారెల్లి కృష్ణవేణి దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర విత్తన సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, ఖమ్మం జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, వైరా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జున్‌రావు, మున్సిపాల్ మాజీ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, డాక్టర్ కోటయ్య, ఏదునూరు శ్రీను, బోసు, షేక్ సైదా, అడుసుమల్లి బోసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# సోషలిస్ట్ విప్లవం కోసం పోరాడిన రాయల

ప్రజాపక్షం/ఇల్లందుః రాయల చంద్రశేఖర్, ఎల్లన్న, యాదన్న లు తమ జీవితమంతా పీడిత ప్రజల పక్షాన నిలబడి సోషలిస్ట్ విప్లవం కోసమే జీవితం అంతా పోరాడారని సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ మొదటి వర్ధంతి సభ సందర్భంగా ఇల్లందు పట్టణం జెకె కాలనీలో ఏర్పాటుచేసిన స్మారక స్థూపం వద్ద నివాళులర్పించి ప్రభుత్వ వైద్యశాల, జగదాంబ సెంటర్, పాత బస్టాండ్ సెంటర్ మీదుగా చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవనం వరకు ర్యాలీగా వచ్చి ట్రస్ట్ భవనం కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన రాయల చంద్రశేఖర్ ఎల్లన్నల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించి వర్ధంతి సభ నిర్వహించారు. కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ విప్లవ జీవితంపై ముద్రించిన పుస్తకం ఆవిష్కరించారు. చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్ లో చంద్రశేఖర్ మీటింగ్ హాల్ నామకరణం చేసి ప్రారంభించారు. అనంతరం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ అధ్యక్షతన జరిగిన సభలో వారు పాల్గొని మాట్లాడుతూ నేడు దేశంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు మైనార్టీలను శత్రువులుగా ఎంచుకొని వేటాడి చంపుతున్నారు అని అన్నారు. పౌర ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ దాడులకు తెగపడుతూ భారత రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్నారని దేశంలో ఒక్క శాతం ఉన్న కార్పొరేట్ శక్తులకు దేశ సంపద సహజ వనరులను తాకట్టు పెడుతూ ప్రశ్నించిన వారిని అర్బన్ నక్సలైట్లుగా ముద్ర వేసి జైల్లో కుక్కుతున్నారని అన్నారు. పక్కనే ఉన్న బస్తర్ చతిస్గడ్ ఏరియాలో అమాయక ఆదివాసులను చంపుతూ రక్తపుటేరులు




పారుస్తున్నారని మధ్య భారతంలో భారత రాజ్యాంగం అమలు కావడం లేదని అన్నారు. రైతు ఉద్యమాలను, కార్మిక ఉద్యమాలను నీరుగారుస్తూ హక్కుల కాలరాస్తున్న సందర్భంలో కామ్రేడ్ చంద్రశేఖర్ మరణించడం రైతు ఉద్యమాలకు సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీకి తీరని లోటని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, రమక్క,కేజీ రామచందర్, చిన్న చంద్రన్న, చంద్రశేఖర్ జీవిత సహచరి విమల, కెచ్చల రంగారెడ్డి, ముద్ద బిక్షం, నాయిని రాజు, జగ్గన్న, అమర్ల పూడి రాము, అజ్మీర బిచ్చ, కొత్తపల్లి రవి, జాటోత్ కృష్ణ, బుర్ర వెంకన్న, యాకూబ్ శావళి, రేస్ బోసు, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ పాల్గొన్నారు.

# మంత్రులను విమర్శించేస్థాయి సంజీవ్ నాయక్‌కు లేదు

ప్రజాపక్షం/ఇల్లందుః ఉమ్మడి జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు, ఇల్లందు ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి బిఆర్ఎస్ నేత సంజీవ్ నాయక్ కు లేదని కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు లు అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మాదిరిగా అమలుకు సాధ్యం కానీ హామీలు ఇవ్వడం కాంగ్రెస్ కాదని, ఖచ్చితంగా ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అసలు ఉమ్మడి ఖమ్మం జిల్లాతో సంబంధం లేని వ్యక్తి ఇల్లందుకు వచ్చి కాంగ్రెస్ పార్టీపై లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. సంజీవ్ నాయక్ కు ఏమైనా ఇల్లందు ఎమ్మెల్యే టికెట్ కావాలని ఉంటే కెసిఆర్ వద్దకు వెళ్లి అడగాలే కానీ ఇలాంటి విమర్శలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. 100 ఏళ్ల చరిత్ర కలిగిన పార్టీ గురించి తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. ఉమ్మడి జిల్లా మంత్రులు, ఇల్లందు ఎమ్మెల్యేలను శవయాత్ర చేస్తానని మాట్లాడడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో



మారు కాంగ్రెస్ పార్టీ, మంత్రులు, ఎమ్మెల్యే, ప్రభుత్వంపై ఇష్టానుసారంగా మాట్లాడితే సరైన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. అదే విధంగా నేడు జెకె కాలనీలోని స్టేడియంలో జరిగే కొత్త రేషన్ కార్డులు, డ్వాక్రా మహిళలకు రుణాల పంపిణికి వస్తున్న మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, యంపి పోరిక బలరాం నాయక్ పర్యటనకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో శ్రీ హరి హర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందే సదానందం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీనివాస్, పడిదల నవీన్, తాటి బిక్షం, ముక్తి కృష్ణ, ఈసం లక్ష్మణ్, పందిళ్ళ వెంకన్న, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక శక్తులపై పోరాటాలు చేద్దాం

ప్రజాపక్షం/గుండాల : ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న శక్తులపై పోరాటాలు చేపడతామని గుండాల మండల సిపిఐ కార్యదర్శి వాగబోయిన రమేష్ అన్నారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సహాయ కార్యదర్శి ఉయికే సమ్మయ్య, గడ్డం శ్రీనివాస్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడుతాం అన్నారు. ఇలాంటి పోరాటాల ఫలితంగానే పోడుభూములకు పట్టాలువచ్చాయని, కాని అవి పూర్తిస్థాయిలో ఇవ్వలేదన్నారు. గిరిజనులతో పాటు గిరిజనేతరులకు కూడా పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇళ్ల విషయంలో రాజకీయాలు మాకునకోవాలని, అర్హులైన పేదలందరికీ పథకాన్ని వర్తింపజేయాలన్నారు. ఫారెటు అధికారులు సాగులో ఉన్న భూముల జోలికి రావద్దని, పోడు నరికితే ఆపుకోవాలని అన్నారు. త్రీఫేస్ విద్యుత్ లైన్‌కు అడ్డుపడకుండా రైతులకు మేలు చేయాలని, వందేళ్ల చరిత్ర కలిగిన సిపిఐ అని, రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతీ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జిల్లా పార్టీ కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆళ్లపల్లి మాజీ వైస్ ఎంపిపి రేసు ఎల్లయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో స్థానిక స్థానాలు ఖరారు

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్థానిక ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం స్థానాలను ఖరారు చేసింది. బిసి రిజర్వేషన్ 42 శాతం ప్రాతిపదికన త్వరలో స్థానిక ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ముందస్తు కసరత్తు ప్రారంభించింది. జిల్లాలో జెడ్‌పిపి 1, జెడ్పిటిసిలు 22, ఎంపిపిలు 22, ఎంపిటిసిలు 233 స్థానాలు ఉన్నాయి. జిల్లాల్లో ప్రభుత్వం నిర్ణయించిన రిజర్వేషన్ల ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికల్లో స్థానాలు ఉండనున్నాయి.

## మరోసారి సత్తా చాటిన ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ విద్యార్థులు

ప్రజాపక్షం/మణుగూరుః ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కి చెందిన రామటెంకి స్నితిక్ , సాలెంద్ర ప్రీతం యాదవ్ అనే విద్యార్థులు జవహర్ నవోదయ విద్యాలయానికి ఎంపికైనట్లు ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ ఎండీ యూసఫ్ షరీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల మంది విద్యార్థులు పోటీ పడ్డ పరీక్షలో తమ విద్యార్థి విజయం సాధించడం ఆనందంగా ఉందని చెప్పారు. ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ కరస్పాండెంట్ ఎండీ ఖాదర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించడం ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ కి మాత్రమే సాధ్యమని అన్నారు. సందర్భంగా రామటెంకి స్నితిక్, సాలేంద్ర ప్రీతం యాదవ్ లను పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు అభినందిస్తూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ ఎండీ యూసఫ్ షరీఫ్, కరెస్పాడెంట్ ఎండీ ఖాదర్, డైరెక్టర్స్ ఎండి యాకుబ్ షరీఫ్, ముక్కు నర్సారెడ్డి, నరేంద్ర, సురేష్,ఉపాధ్యాయులు , కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# సొసైటీ ద్వారా రుణాలు

ప్రజాపక్షం/పాల్వంచ : పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ ద్వారా రైతులకు పంట రుణాలు అందించేందుకు రూ. 33 లక్షలు మంజూరైనట్లు సొసైటీ అధ్యక్షులు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో పాలక మండల సమావేశం బుధవారం జరిగింది. ఈ సంధర్భంగా కొత్వాల మాట్లాడుతూ202526 సంవత్సరానికి ఖరీఫ్ సీజన్‌కు గాను డిసిసిబి ద్వారా ఇప్పటి వరకు రుణాలు తీసుకోని రైతులకు, సొసైటీ ద్వారా రుణం తీసుకున్న రైతులకు వారి అర్హతలను బట్టి అదనంగా రుణాలు ఇవ్వటానికి నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు.కొత్తగా రుణాలు తీసుకోబోయే రైతులు ఆగస్టు ఒకటి వరకు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతులు తమ భూమి వివరాలతో కూడి పట్టాదార్ పాసు పుస్తకం 1, బి. పహాణి, ఈసి. నో డ్యూస్, ఆధార్ కార్డుతో పాటుగా నాలుగు ఫోటోలు సొసైటీ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామమోహనరావు, చౌగాని పాపారావు, మైనేని వెంకటేశ్వరరావు, జరబన సీతారాంబాబు, భూక్యా కిషన్, నిమ్మల సువర్ణ, బర్ల వెంకట రమణ, సొసైటీ సిఈఓ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కోటి తలంబ్రాల వడ్లకు ప్రత్యేక పూజలు

ప్రజాపక్షం/భద్రాచలం : శ్రీ సీతా రామ చంద్ర స్వామివారి కళ్యాణోత్సవానికి వాడే కోటితలంబ్రాల వడ్లకు బుధవారం రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని కోరుకొండకు చెందిన శ్రీకృష్ణసేవా సమితి నిర్వాహకులు నాటే వడ్లను ముందుగా ఆలయానికి తీకుచొచ్చి ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా గిరి ప్రదిక్షణ నిర్వహించారు. ఆలయ పురోహితులు స్వామివారి పాదాల చెంత వడ్లను ఉంచి పూజాధికార్యక్రమాలు నిర్వహించిన అనంతరం కమిటీ సభ్యులకు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంతో పాటు పలువురు పాల్గొన్నారు.



# ఘనంగా స్వామికి నిత్యకళ్యాణం

ప్రజాపక్షం/భద్రాచలం : శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి ఆలయంలో బుధవారం ఘనంగా స్వామివారికి నిత్యకళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. తెల్లవారురుఘామునే స్వామి గోదావరి నది నుండి పావన నదీ జలాలను తీసుకొచ్చి ఆలయాన్ని సంప్రోక్షణ చేశారు. అనంతరం సుప్రభాత సేవ నిర్వహించి రామయ్యకు బాలభోగం నిర్వహించి భక్తులకు సర్వదర్శనం కల్పించారు. అనంతరం ప్రత్యేకంగ అలంకరించిన ఉత్సవమూర్తులను పల్లకీలో కూర్చుండబెట్టి గర్భగుడి నుండి బేడా మండపానికి తోడుకొచ్చారు. ప్రత్యేకంగా సిద్ధం చేసిన పెళ్లిపీఠలపై సీతారాములను ఆశీనులన గావించారు. ఉత్సవమూర్తుల శిరస్సులపై జీలకర్రబెల్లం మిశ్రమాన్ని ఉంచి పెళ్లి తంతు సాగించారు. రామయ్యను పెళ్లికుమారునిగా, సీతమ్మను పెళ్లి కుమార్తెగా భావించి భక్తులు కట్నకానుకలు సమర్పించారు. నిత్యకళ్యాణానికి వచ్చేసిన భక్తులకు స్వామివారి ప్రసాదంతో పాటు శేషవస్త్రాలు సమర్పించారు.



# బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో ప్రవేశాలు

ప్రజాపక్షం/పాల్వంచ : పాల్వంచలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం లెర్నర్ సెంటర్‌లో డిగ్రీ మొదటి సంవత్సరం బి., బి.కామ్, బి.ఎస్‌సి మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సులలో ప్రవేశాలకు ధరఖాస్తులు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ పోలారపు పద్మ, కో ఆర్డినేటర్ పారెల్లి శ్రీనివాసరావులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ ఇంటర్ మీడియెట్, ఓపెన్ ఇంటర్ పాసైన వారు, పాలిటెక్నిక్, ఐటిఐ మరియు రెండు సంవత్సరాల డిప్లమా కోర్సులు పాసైన విద్యార్థులు డిగ్రీలో ప్రవేశాలకు ధరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు. చివరి తేది 13.08.2025 వరకు www.braouonline.in ద్వారా ఫీజులు చెల్లించాలని మరిన్ని వివరాల కోసం 7382929727కు ఫోన్ చేసి తెలుసుకోవాలని సూచించారు.

# జగదీష్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి

ప్రజాపక్షం/నేలకొండపల్లి : రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంను అభివృద్ధి పథంలో తీసుకెళ్తుంటే జగదీష్ రెడ్డి కి తట్టుకోలేక పోతున్నారని అన్నారు. అక్కసుతో మతిభ్రమించి మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. బహిరంగ క్షమాపణ చెప్పకోతే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లో అత్యంత పారదర్శకంగా వ్యవహరిస్తున్న మంత్రిని ఇష్టానుస్తారంగా మాట్లాడితే జగదీష్ రెడ్డిని రాష్ట్రంలో తిరగనీయమని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో నాయకులు కడియాల సరేష్, మారగాని అంజయ్య, గుండా బ్రహ్మం, చెరుకూరి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యం

**-విద్యా బోధనకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలి**
**-స్కూల్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు**
**-తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి**
**- ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్‌తో కలిసి సమీక్ష**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి తెలిపారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజతో కలిసి బుధవారం మధిర నియోజక వర్గంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 11 ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా విద్యా కమిషన్ ఛైర్మన్ మురళి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా మన మంతా ధృఢచిత్తంతో పని చేయాలన్నారు. తెలంగాణ విద్యా కమిషన్ తరుపున ప్రభుత్వానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రతి మండలంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రవేశపెట్టాలని సిఫారసు చేశామన్నారు. మధిర నియోజక వర్గ పరిధిలో ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శవంతంగా అభివృద్ధి చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో టీచింగ్ సరిగా జరిగేలా, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఆహ్లాదకర వాతారణం సృష్టించాలన్నారు. ఈ దిశలో 11 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించినట్లు అందులో రెండు పాఠశాలలను కేటగిరి ఒకటి క్రింద తొమ్మిది పాఠశాలలను కేటగిరి రెండుగా విభజించాలన్నారు. కేటగిరి ఒకటిలోని రెండు పాఠశాలలను ఎంపిక చేసి వాటిలో 1000 నుంచి 1200 మంది విద్యార్థులకు సరిపడ తరగతి గదులు, లైబ్రరీ, ల్యాబ్స్, స్పోర్ట్స్, కిచెన్, డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ వంటి సౌకర్యాలను పూర్తి స్థాయిలో అందించాలన్నారు. కేటగిరి 2లోని తొమ్మిది ప్రభుత్వ పాఠశాలల్లో కోటి నుంచి రెండు కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. కేటగిరి 1లో సిరిపురం, జమలాపురం పాఠశాలలను ఎంపిక చేస్తున్నట్లు వీటిలో పూర్తి స్థాయిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌గా అభివృద్ధి చేయాలన్నారు. కార్పోరేట్ స్థాయిలో తరగతి గదులను డిజైన్ చేయాలన్నారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ద్వారా అభివృద్ధి పనులు చేయాలన్నారు. ఈ కమిటీలో విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రమే 30 మంది సభ్యులుగా ఉండాలని వారిలో 50 శాతం మహిళలు ఉండాలన్నారు. పాఠశాలల్లోని ఒక్కో విద్యార్థి నుంచి నామినల్‌గా రూ. 1000 వసూలు చేసి స్కూల్ కార్పస్ ఫండ్ సృష్టించాలన్నారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ డిప్యూటీ సిఎం ఆదేశాల మేరకు మధిర నియోజక వర్గ పరిధిలో ఉన్న ఐదు మండలాల్లో ఎంపిక చేసిన 11 ప్రభుత్వ పాఠశాలలు పైలెట్ ప్రాజెక్టు క్రింద సంపూర్ణంగా అభివృద్ధి చేయాలన్నారు. దీనిని ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి సత్యనారాయణ, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, ఈఈ విన్సెంట్ రావు, మండల విద్యా శాఖాధికారులు, డిఈలు, ఏఈలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి కార్మికులు ఒంటి కాలుపై నిల్చోని నిరసన




**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి కార్మికులు మూడో రోజున వంటి కాలుపై నిల్చోని నిరసన వ్యక్తం చేస్తూ సమ్మె చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ముందు మూడో రోజున నిరసన కార్యక్రమంలో భాగంగా కార్మికులు రోజువారి నిరసన లో భాగంగా వేతనాలు వేసే వరకు కూడా నిరసన కార్యక్రమాలు చేస్తామని జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు తెలిపారు. అసలే పేద కుటుంబాలైనా వారు పూట గడవని పరిస్థితిలోఉన్నారని వారికి వేతనాలు విడుదల చేసి ఆదుకోవాలని కోరారు. ఈ నెల 23వ తేదీ లోపు వేతనాలు జమ చేయనిచో పూర్తిగా విధులకు గైర్హాజరవుతామని ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు, కార్మికులు స్వరూప, సురేంద్ర, ప్రమోద్, నాగమణి, కోటేశ్వరిలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్, రబీలో సాగునీటినందిస్తాం



**ప్రజాపక్షం/కల్లూరు:** ఖరీఫ్ , రబీ కాలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు ప్రతి ఎకరాకు నీరు అందించి రైతులు కష్టాల్ని తీరుస్తామని నీటి పారుదల శాఖ ఎస్ఈ జి. వాసంతి ప్రజాపక్షం కు తెలిపారు. ప్రస్తుతం గోదావరి జలాలు వెయ్యి క్యూసెక్కులు కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, సత్తుపల్లి ప్రాంతాలకు గోదావరి జలాలతో నారు మడులను, ఎండిపోతున్న పంటలను తమ సిబ్బందితో పర్యవేక్షిస్తూ రైతులకు న్యాయం చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు నేరుగా తమ యొక్క కార్యాలయంలో కానీ తమ సెల్ నెంబర్లు గాని సంప్రదించాలని రైతులను కోరారు. నీరు వచ్చే సమయంలో రైతులకు అందుబాటులో ఉండి సేవలను అందిస్తామని రైతులు కష్టపడి పంటలు పండించి రాష్ట్రానికిసేవలు చేస్తున్నారని ప్రభుత్వం నీరు అందించే సమయంలో అండగా ఉంటామని పేర్కొన్నారు.

# విషజ్వరాలతో మంచం పట్టిన కాకరవాయి

**- డెంగ్యూ జ్వరం లక్షణాలతో భూక్య పద్మ మృతి**
**- జిల్లా కలెక్టర్ ఆదేశాలను పట్టించుకోని వైద్య అధికారులు**
**- అలంకారప్రాయంగా పల్లెదవఖానా, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం**



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** మండల పరిధిలోని సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న కాకరవాయి పల్లెదవఖానా, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం అలంకరప్రాయంగా ప్రజలకు దర్శనమిస్తున్నాయి. గ్రామంలో విషజ్వరాలతో ప్రజలంతా మంచం పట్టి ఇబ్బందులు ఎదుర్కొంటుంటే కనీసం ఫీవర్ సర్వే చేయకుండా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయకుండా ఎదో ఒక పేపర్లో వార్త వస్తే మొక్కుబడిగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ముందుగానే ఫీవర్ సర్వే చేసి ప్రజల ఆరోగ్యం పట్ల చర్యలు తీసుకోవాల్సిన వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ శ్రీజ తిరుమలాయపాలెం ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి మండల అధికారులతో మాట్లాడుతూ వర్షాకాలం సమయంలో ముందుగానే గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని చెప్పినా కనీసం పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, వైద్య అధికారులు, సిబ్బంది నిర్లక్ష్య ధోరణి విడనాడట్లేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నా అధికారుల తీరు మాత్రం మారటం లేదు. మండల పరిధిలోని సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న కాకరవాయి పల్లె దవఖానాతో పాటు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రానికి అన్ని వసతులు కల్పించినా ప్రజల ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలో శనివారం సాయంత్రం భూక్య పద్మ(50) డెంగ్యూ లక్షణాలతో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలుపుతున్నారు. మొదట విషజ్వరంతో బాధపడుతున్న పద్మను గ్రామంలో వైద్యులు పరీక్షించి అనంతరం ఖమ్మంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించగా ఆమెకు విష జ్వరం తీవ్రంగా ఉండటంతో పరీక్షించిన వైద్యులు ఆమె తెల్ల రక్త కణాలు పూర్తిగా పడిపోయాయని ఆమె డెంగ్యూ ఉన్నట్లు వైద్యులు తెలిపారని కుటుంబసభ్యులు తెలిపారు. గ్రామంలో మంచినీరు కలుషితం అయ్యాయని, ఆ నీటిని ప్రజలు తాగుతున్నారని, మంచినీటి ట్యాంకులు ఇంతవరకు శుభ్రం చేయటం లేదని, అన్ని గ్రామాల్లో సైడ్ కాల్వలు పూర్తిగా అస్తవ్యస్తంగా ఉన్నాయని, వర్షం వచ్చిదంటే సైడ్ కాల్వల్లో చెత్త పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వారు తెలిపారు. విష జ్వరాలతో గ్రామంలో కొంతమంది హైద్రాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విషజ్వరాలతో కాకరవాయి ప్రజలు ఇబ్బంది పడుతుంటే స్థానికంగా ఉన్న వైద్య సిబ్బంది మాత్రం నిర్లక్ష్యంగా ఉంటూ సమయపాలన పాటించుకుండా గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయకుండా ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలి వైద్య సిబ్బంది ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం లక్షల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నా వైద్యులు మాత్రం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా గ్రామంలో జ్వరపిడితులను గుర్తించి వారికి వైద్యం అందించకపోతే మరెన్నో మరణాలు సంభవిస్తాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, వైద్య అధికారులు స్పందించి పంచాయతీ సిబ్బందితో పాటు వైద్యాధికారులను గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఫీవర్ సర్వే చేసి జ్వరపీడితులను గుర్తించి సరైన వైద్య అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# 17న వైరాలో ఉమ్మడి ఖమ్మం జిల్లా గిరిజన సంఘం విస్తృత స్థాయి సమావేశం

**ప్రజాపక్షం/వైరా:** తెలంగాణ గిరిజన సంఘం(టిజిఎస్) ఉమ్మడి ఖమ్మం జిల్లా విస్తృతస్థాయి సమావేశం జులై17న శుక్రవారం వైరా బోడేపూడి భవన్‌లో జరుగుతుందని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బానోతు బాలాజి, భూక్యా వీరభద్రం తెలిపారు. గిరిజన సమస్యలు, విద్యా వైద్యం, పోడు భూముల సమస్య తండాలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించాలని, ఖమ్మం జిల్లా గిరిజన అభివృద్ధికి ఐటిడిఏ ఏర్పాటు, అనేక అంశాలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు వైరా సమావేశంలో రూపకల్పన చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర కార్యదర్శి రామావత్ శ్రీరామ్‌నాయక్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య కార్యకర్తలు ఆహ్వానితులు అందరూ సకాలంలో ఉదయం 10గంటలకు చేరుకోవాలని వారు ఓ ప్రకటనలో కోరారు.

# కేజీబీవీ వసతులు పరిశీలించిన తహశీల్దార్



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఏదులాపురం మున్సిపాలిటీపరిధిలోని సత్యనారాయణపురంలో గల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవి)ని తహశీల్దార్ పిల్లి రాంప్రసాద్ బుదవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంతో పాటు ఇంటర్‌మీడియట్ కళాశాల వసతులను పరిశీలించారు. అలాగే విద్యార్థులతో కలిసి బోజనం చేసి వారితో మాట్లాడి సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడక్కడ సమస్యలను గుర్తించి వాటిని తక్షణమే పరిష్కరించాలని, నిర్వాహకులను సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ మూడ్ శ్రీనివాస్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అయేషా, అధ్యాపకులు పాల్గొన్నారు.

# జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్‌రోడ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి దిష్టి బొమ్మను బుదవారం దగ్ధం చేశారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మానం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివా స్‌రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో టిపిసిసి రాష్ట్ర క్యాంపెన్ కన్వీన ర్ ధరావత్ రామ్మూర్తి నాయక్, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షురాలు హారికనాయుడు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు అంబటి సుబ్బారావు, తమ్మినేని నవీన్, అజ్మీర అశోక్‌నాయక్, భూక్య సురేష్‌నాయక్, మండల నాయకులు బానోత్ కిషోర్, కందుకూరి వెంకటనారాయణ, పల్లెర్ల పాండయ్యా, కొర్ని సీతరాములు, సంఘయ్య, బత్తిని యాలాద్రి, చీకటి శ్రీను, పాలేరునియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిరణ్‌కుమార్, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# వానలు కురవాలి.. పంటలు పండాలి



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** వానలు కురవాలి విరివిగా పంటలు పండాలి వరుణ దేవుడా అంటూ మండల కేంద్రంలోని బొడ్రాయికి 108 వెన్నెల నీటితో స్థానిక రైతులు అభిషేకాలు నిర్వహించి సంబరాలు చేశారు. వర్షాలు లేక విత్తిన విత్తనాలు మొలకెత్తక రైతులు బెంబేలెత్తుతున్నారు. ఇప్పటికే విత్తనాల కోసం ఎరువుల కోసం అప్పులు చేసి సాగు చేస్తున్న రైతన్నలకు అప్పుల భారంతో పాటు వరుణ దేవుడ కరుణించక దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారు. అనాదిగా బొడ్రాయికి మైసమ్మకు సంబరాలు జరుపుతే వర్షాలు కురుస్తాయని నమ్మకం అదే క్రమంలో మండల కేంద్రంలోని స్థానిక రైతులు అబ్బు నాగేశ్వరరావు నరెడ్ల వెంకన్న ఆధ్వర్యంలో ఆళ్లపల్లి బొడ్రాయికి నోట ఎనిమిది బిందెల నీటితో డప్పు వాయిద్యాల మధ్య అభిషేకం నిర్వహించి, వానలు విరివిగా కురవాలని పంటలు బాగా పండాలని భగవంతుని ప్రార్థించారు. ఈకార్యక్రమంలో కందిమల్ల రవి, నరేడ్ల ప్రవీణ్‌కుమార్ వర్మ, అబ్బు సమ్మయ్య, నరెడ్ల శ్రీను, పానుగంటి నరసింహారావు, కందిమల్ల రాజు, దేవేంద్రం, శోభన్, నరేడ్ల వెంకన్న, నరసింహారావు, సత్యం, కందిమల్ల స్వరూప, నరసింరత్నం, భవాని, రమాదేవి, ఉమాదేవి, అనసూర్య, సరిత, సుధారాణి, ఝాన్సీ, మందాకిని, తదితరులు పాల్గొన్నారు.